నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

అభివృద్దే ధ్యేయంగా ముందుకు

నవతెలంగాణ-బోథ్

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని సొనాల, దేవులనాయక్‌తండా గ్రామంలో సీసీ రోడ్డు, మురికి కాలువ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల పార్టీ అని, అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సొనాల అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్‌భాస్కర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్, సకారం, రోహిదాస్, బలిరామ్, సదాశివ్ పాల్గొన్నారు.



మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా సూచించారు. నీతి అయోగ్‌లో మండలం ఎంపికైన సందర్భంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. చేసే అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం పీహెచ్‌సిని సందర్శించారు. ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. ఆసుపత్రిలో కావాల్సిన సౌకర్యాలపై వైద్య సిబ్బందిని అడిగి ఆరా తీశారు. సమావేశంలో ఎంపీడీఓ జవహర్‌లాల్, ఏంఈఓ ఆశన్న, ఏఓ రమేష్, పీహెచ్‌సి డాక్టర్ రాంబాబు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

- మూడు రోజుల్లో పెండ్లి ఉండగా దుర్ఘటన

నవతెలంగాణ-కడెం



మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన నీరాల వినోద్ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. కుటుం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..బుధవారం బాత్రూంలో స్నానం చేస్తుండగా వాటర్ హీటర్‌తో విద్యుత్ షాక్ తగలడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. పెండ్లి నిశ్చయమై మూడో రోజుల్లో పెండ్లి జరగాల్సిన ఉండగా యువకుడు మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కుభీర్

మండలంలో రంజిని, రంజినితండా, బెల్గాం, హల్దా, కుభీర్ తదితర గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిని కాంగ్రెస్ నాయకులు నారాయణ్‌రావు పటేల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణ్‌రావు పటేల్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. నియోజకవర్గంలో 10 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు అమలు చేస్తుందన్నారు. రంజిని మాజీ ఎంపీటీసీ హనుమలు, మాజీ సర్పంచ్ దేవేందర్, అనిల్ నర్సన్న, దొంతుల రమేష్, బెల్గాం నుంచి రమేష్ పటేల్, కుభీర్ నుంచి వివేక్ తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన సభ్యుడు జావిద్ ఖాన్, సతీష్, రమేష్, విజయ్, అజయ్ పాల్గొన్నారు.

పౌష్టికరమైన ఆహారం అందించాలి



నవతెలంగాణ-ఉట్నూర్

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికరమైన ఆహారం అందించాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దళితవాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందించాలని, ఉపాధ్యాయులు, ఆయాలు సమయాన్ని తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, అరటిపండు, ఇతర ఆహార పదార్థాలు అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ ఉపాధ్యాయులకు సూచించారు.

16న దేగాంలో రాస్తారోకో



నవతెలంగాణ -ముధోల్

రైతాంగ సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా దేగామలో జరిపే రాస్తారోకోలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజు అన్నారు. బుధవారం మండలంలోని మచ్కల్, రాంటెక్, ముద్గల్, న్యూ ముద్గల్, సరస్వతినగర్‌లో సంబంధిత కరపత్రాలు పంపిణీ చేస్తూ భారత్ బంద్ గురించి ప్రచారం చేశారు. కనీస మద్దతు ధర చట్టం, స్వామినాథన్ సిఫారసుల అమలు, రైతు రుణాల మాఫీ, రైతు కూలీలకు పెన్షన్, రైతు వ్యతిరేక చట్టాల రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకేఎంఎస్ జిల్లా నాయకులు గంగాధర్, ముత్తన్న, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మహేందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్, ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

బదిలీపై వచ్చిన తహసీల్దార్ జానకి, ఎంపీడీఓ రాంప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు తహసీల్దార్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీడీఓకు ఎంపీవో నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శుల బృందం స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు..

ఓసీ ప్రమాదంలో కాలు కోల్పోయిన కాంట్రాక్టు డ్రైవర్

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనిలో బుధవారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జీవీఆర్ ఓబీ కాంట్రాక్ట్ కంపెనీలో కాంట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న మొగిలి శ్రీకాంత్ ఆగి ఉన్న ఓల్వోను మరొక ఓల్వో వెనుక నుండి ఢీ కొట్టడంతో అతని కుడి కాలు సగం వరకు తెగి పడింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

బాధితుడికి న్యాయం చేయాలి : ఏఐటీయూసీ

గాయపడిన మొగిలి శ్రీకాంత్‌కు న్యాయం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మోత లచ్చయ్య డిమాండ్ చేశారు. బుధవారం సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద ఘటనను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జీవిఆర్ కంపెనీ నడిపిస్తున్న వాహనాలకు ఎలాంటి రేడియం స్టిక్కర్లు లేవని, వాహనాలకు ఇండికేటర్స్ లేకపోవడం వల్ల ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత జీవిఆర్ కంపెనీ వహించి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్మికునికి రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు

సింగరేణిలో అధికారుల నిర్లక్ష్య వైఖరి, కాంట్రాక్టర్ల అహంకారపూరిత చర్యల వల్ల ప్రమాదం చోటుచేసుకుందని, కాంట్రాక్ట్ కార్మికునికి రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు అన్నారు. అనుమతి లేకుండానే వాహనాలు నడుస్తున్నాయని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే మొగిలి శ్రీకాంత్‌కు ప్రమాదం జరిగి కాలు విరిగిందని తెలిపారు. అధికారులు ఉత్పత్తి లక్ష్యాలపై పాకులాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అతనికి మెరుగైన వైద్యం అందించి, ఎక్స్‌గ్రేషియా చెల్లించకుంటే పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.



సార్వత్రిక సమ్మె విజయవంతానికి బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నిర్మల్



ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాటానికి అన్ని రంగాల కార్మికులు సిద్ధమయ్యారని తెలిపారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ.10లక్షలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో మున్సిపల్ రోడ్‌లో బహిరంగ భారీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్, ఏఐటీయూసీ నాయకుడు ఏకాదశి శ్రీనివాస్‌చారి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామలక్ష్మణ్, హరిత, అధ్యక్షులు రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంభు, పట్టణ నాయకులు పోశెట్టి, అతిక్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు దిగంబర్ పాల్గొన్నారు.

దారులన్నీ నాగోబా వైపు..!

- జనసంద్రంగా నాగోబా జాతర
- దర్శనం కోసం బారులు తీరిన జనం
- విపరీతంగా పెరిగిన రంగుల రాట్నం ధరలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన నాగోబా జాతర ప్రారంభమై ఐదు రోజులకు చేరుకుంది. జాతరకు భక్తుల తాకిడి రోజురోజుకు అధికమవుతోంది. జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాల భక్తులు సైతం తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దీంతో నాగోబా ప్రాంగణం జనసంద్రంగా మారుతోంది. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసి పోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దర్శనం కోసం బారులు

నాగోబా దర్శనం కోసం భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో గంటల కొద్దీ బారులు తీరుతున్నారు. జాతరకు వచ్చే ప్రతి ఒక్కరు నాగోబా దర్శనం అనంతరం సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో దుకాణాలన్నీ కిక్కిరిసి పోతున్నాయి. జాతరకు కుటుంబ సమేతంగా వస్తున్న ప్రతి ఒక్కరు హోటళ్లు, వివిధ దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేస్తున్నారు.

పెరిగిన రంగుల రాట్నం ధరలు



గతంతో పోలిస్తే ఈసారి జాతరలో రంగుల రాట్నం ధరలు పెరిగాయి. ఒక్కొక్కరికి రూ.50 వసూలు చేయడంతో భక్తులపై భారం పడుతోంది. మరో వైపు వివిధ దుకాణాలకు సైతం దేవాదాయ శాఖ వారు ఒక్కో ప్లాటుకు రూ.20వేల వరకు పెంచడంతో వస్తువుల ధరలను విపరీతంగా పెంచి అమ్ముతున్నారు. ఇది కూడా భక్తులకు భారంగా మారింది.

ఆర్టీసీ బస్సుల్లో పెరిగిన రద్దీ

ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఏ బస్సులో చూసిన కాలు పట్టలేనంత రద్దీగా ఉంటోంది.

అనేక మందికి బస్సుల్లో స్థలం లేక పోవడంతో ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ జాతర అధికారికంగా ఈ నెల 15తో ముగుస్తుంది. అనధికారికంగా మరో మూడు రోజుల వరకు కొనసాగనుంది.





ముధోల్ తహసీల్దార్‌గా విఠల్

నవతెలంగాణ -ముధోల్

ముధోల్ తహసీల్దార్‌గా పి.విఠల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన యండి.అతికొద్దీన్ బదిలీపై నిర్మల్ కలెక్టరేట్‌కు వెళ్లారు. నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్‌డీఓ కార్యాలయంలో డీఏవోగా పని చేస్తూ విఠల్ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఆర్ఐ నారాయణ పాల్గొన్నారు.

ఎంపీడీఓగా మురళీధర్ బాధ్యతలు

ఉట్నూర్ : ఎంపీడీఓగా మురళీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందజేస్తానని తెలిపారు. ఎంపీడీఓను ఈజీఎస్ ఏపిఓ, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'ప్రాణహిత'ను నిర్మించండి

- కేంద్రం నుండి సహకారమందేలా చూస్తాం
- అసెంబ్లీలో పాల్వాయి హరీష్‌బాబు
- ఎస్పీఎంలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రస్తావన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కౌటాల మండలం తుమ్మిహేటి వద్ద ప్రాణహిత నదిపై ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని బుధవారం అసెంబ్లీలో సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ప్రస్తావించారు. జీరో అవర్‌లో తనకిచ్చిన సమయంలో ఆయన నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి ముందుకు వచ్చి కేంద్రానికి ప్రతిపాదిస్తే ప్రధానమంత్రి కిసాన్ సంచాయిక్ యోజన కింద నిధులు ఇచ్చే అవకాశముందని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఉత్తర తెలంగాణలోని పలు నియోజకవర్గాలకు నీరందే అవకాశముందని తెలిపారు. సిర్పూరు పేపర్ మిల్లు యాజమాన్యం స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం లేదని, స్థానికులకు ఉద్యోగాల కల్పనలో ప్రాధాన్యత కల్పించేలా చూడాలని సూచించారు. పోడు రైతుల మీద అటవీ, పోలీసు అధికారులు వేలాది కేసులు పెట్టారని, తాను కూడా ఈ కేసులో 40 రోజుల పాటు ఆదిలాబాద్ జైలుకు వెళ్లిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కేసులను మాఫీ చేయడమా లేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి వీటికి పరిష్కారం చూపడమా అనే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

బీజేపీ చీఫ్‌విప్‌గా హరీష్‌బాబు

భారతీయ జనతా పార్టీ చీఫ్‌విప్‌గా సిర్పూర్(టి) ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి బుధవారం లేఖ జారీ చేశారు. గత ఎన్నికలలో సిర్పూరు (టి) నియోజకవర్గం నుండి మొదటి సారిగా అసెంబ్లీకి ఎన్నికైన పాల్వాయి హరీష్‌బాబుకు చీఫ్‌విప్ పదవి దక్కడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా చేస్తాం

- నూతన కార్యాలయంలో పాలకవర్గ సమావేశం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా ప్రణాళికాబద్ధంగా నీటిని సరఫరా చేస్తామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవారం నూతన మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ముందుగా సర్వసభ్య సమావేశానికి ఏర్పాట్లు చేయగా అసెంబ్లీ సమావేశాల కారణంగా సమావేశాలు జరపవద్దనే నిబంధన మేరకు కేవలం పాలకవర్గ సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ శైలజను చైర్మెన్‌తో పాటు కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల సహకారంతో పట్టణంలో వేసవిలో తాగు ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మిషన్ భగీరథ ద్వారా పట్టణంలోని 18 వార్డులకు నీటి సరఫరా జరుగుతోందన్నారు. మిగితా కాలనీల్లో రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు మురికి కాలువలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరై పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మరో 11నెలల్లో పాలకవర్గం కాలపరిమితిమి ముగుస్తుందన్నారు.

భావోద్వేగానికి గురైన శైలజ

ఎన్నికల బదిలీల్లో భాగంగా జీహెచ్ఎంసీకి వెళ్తున్నట్లు కమిషనర్ శైలజ తెలిపారు. ఇక్కడి పాలకవర్గం, ప్రజలు అందించిన సహకారం ఎన్నటికీ మరిచిపోలేనని భావోద్వేగానికి లోనయ్యారు. మూడు సంవత్సరాల పాటు ఇక్కడ పని చేయడం సంతోషంగా ఉందన్నారు.

పలువురు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సోనాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్‌రావు పాటిల్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు వినీత్‌కుమార్, సంఘపాల్, అనిల్, సుమన్‌రెడ్డి, శ్రీను కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి గజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఉద్యమకారులకు పార్టీలో తగిన స్థానం కల్పించలేదని, సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసినా గుర్తింపు లేనందున కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. కార్యక్రమంలో సొనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్, నాయకులు, గాజుల పోతన్న, విజయ భాస్కర్‌రెడ్డి, ఉత్తమ్, రవి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-జైనథ్



మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా ఏ.రవీంద్రనాథ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఉన్న ఎంపీడీఓ గజానన్ నిర్మల్ జిల్లాకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో రవీంద్రనాథ్ వచ్చారు. ఎంపీడీఓకు కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది పూలగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎస్.దిలీప్, కార్యాలయ పర్యవేక్షకులు జి. ముత్యం రావు పాల్గొన్నారు.

14న గోవును కౌగిలించుకునే రోజుగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పాశ్చాత్య సంస్కృతి ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజు కాకుండా గోవును కౌగిలించుకునే రోజుగా జరుపుకోవాలని గోమాత సేవ సమితి అధ్యక్షుడు గణేష్ కోరారు. బుధవారం వినాయక్ చౌక్ గోశాలలో గోవులకు గడ్డి పెట్టి వాటిని పూజించి కౌగిలించుకున్నారు. పాశ్చాత్య సంస్కృతిని కాకుండా హైందవ సంస్కృతిని నేటి యువత అలవర్చుకోవాలని గోమాత సేవ సమితి అధ్యక్షుడు గణేష్ కోరారు. ఫిబ్రవరి 14ను గోవును కౌగిలించుకునే రోజుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ప్రధాన కార్యదర్శి రంజాల్కర్ రాహుల్, నాయకులు హన్మాజీవార్ రామకృష్ణ, హేమంత్, గోపిడి నవీన్ రెడ్డి, గజేందర్, గణేష్, కన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

• జనసంద్రమైన బాసర సరస్వతి దేవాలయం • అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-భైంసా/ముదోల్



బాసర ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎంపీ, ఎమ్మెల్యే



బాసర అమ్మవారి ఆలయంలో అక్షరాభ్యాసానికి హాజరైన జనం

వసంత పంచమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బాసర సరస్వతి క్షేత్రంలో తెల్లవారుజాము నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తజనంతో కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల పొడవున భక్తులు బారులు తీరగా దర్శనానికి గంటల తరబడి సమయం పట్టింది. తెల్లవారుజామున అభిషేక పూజలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఉదయం ప్రభుత్వం తరపున సరస్వతి అమ్మవారికి పట్టు వస్త్రాలను ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వసంత పంచమి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ చేయడంతో రాత్రివేళ దేదీప్యమనంగా ఆలయం వెలిగిపోయింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేష్ బాబు, బాసర జెడ్పీటీసీ వసంత రమేష్, నాయకులు రమణారావు, వెంగళరావు, సతీశ్వ రావు, నారాయణరెడ్డి, ఎంపీపీ విశ్వనాథ పటేల్, బిద్దుర్ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బి గంగాధర్ ఉన్నారు.

నార్నూర్ : వసంత పంచిమిని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వసంత పంచమి వేడుకల్లో కరెస్పాండెంట్ జాదవ్ ఉమాజి ఉపాధ్యాయులతో కలిసి సరస్వతి మాతకు పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల చేతుల మీదుగా చిన్నారులకు అక్షర అభ్యాసం చేయించారు. బాసర సరస్వతి ఆలయం నుంచి తెచ్చిన పలక బలపం ప్రసాదం పోషకులకు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్, జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజానంద్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెహ్రూ, దుర్గే మిలింద్, జిల్లా సార్మెడి దుర్గు పటేల్, పాఠశాల సిబ్బంది విశ్వనాథ్, మాజీ జెడ్పీటీసీ రూపావతి న్యానోబా పుష్కర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని విజేత స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూజ చేసి విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రిన్సిపాల్ రజిత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించి ఓనమాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుఖేష్, సతీష్, నవీన్, రాజశేఖర్, చంద్రకళ, నాగమణి, సుష్మిత, ప్రతిభ, నిఖిల, సుమలత, నిఖిత, శరణ్య, విజయశ్రీ, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంలోని శిశు మందిర్‌లో వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి బాసర జ్ఞాన సరస్వతి కుంకుమ, అమ్మ వారి ఫోటోను అందించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ విభాగ్ ప్రభాందకారిణి కట్ట నాగచారి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్‌టీవీ. ప్రసాద్, అడ్వకేట్ పంద్రం శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా సరస్వతి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాళ్లు మంజుల, రమణ, పద్మ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో కళాశాల 39వ వార్షికోత్సవంతో పాటు సరస్వతీ పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి ఒకే రోజు రావడంతో బుధవారం కళాశాలలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి ప్రతిమకు పూజలు నిర్వహించారు. అనంతరం కళాశాల వార్షికోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలను పంచి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ 1985లో కళాశాల ఫిబ్రవరి 14న ప్రారంభమైనదని, అదేవిధంగా 2020లో ఆర్ట్స్, కామర్స్ కళాశాలగా కూడా ఫిబ్రవరి 14న ఏర్పడడం విశేషమన్నారు. కళాశాలకు 39 సంవత్సరాల చరిత్ర ఉందని ఎంతోమంది ప్రయోజకులను తయారు చేసిన కళాశాలని తెలిపారు. కాగా తాను కూడా ఇదే కళాశాలలో పూర్వ విద్యార్థిని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్ రావు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నార్నూర్‌లో..



దిలావర్‌పూర్‌లో..



ఆదిలాబాద్‌లో..



తలమడుగులో..

రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డుపై చిన్నచిన్న తప్పుల కారణంగా జరిగే ప్రమాదలు జరుగుతాయని, దాని వల్ల కుటుంబాలకు నష్టం కలుగుతుందని ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని జిల్లా రవాణ శాఖ అధికారి మనోహర్ అన్నారు. జనవరి 15 నుంచి ప్రారంభించిన రోడ్డు భద్రత మాసోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ బస్సు డ్రైవర్లతో పాటు యువకులు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణ శాఖ అధికారి మనోహర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలతో వచ్చే వారు తప్పని సరిగా నియమ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాల్లో వందల మంది చనిపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. చిన్న పాటి నిర్లక్ష్యం ఇరు కుటుంబాల్లో విషాదం నింపుతుందన్న విషయన్ని గ్రహించాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణగా ఉంటూ రోడ్డు భద్రత నియామలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు మహేష్, సురేష్, ట్రాఫిక్ సీఐ ప్రదీప్ కమార్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

నూతనంగా బదిలీపై మండలానికి వచ్చిన ఎంపీడీఓ జవహర్ లాల్‌ను పలువురు సన్మానించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు ఆయన్ను శాలువాతో సన్మానించి పుష్పాగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బి.వినోద్, ఎం.విజయ్ కుమార్, ఏ.అవినాష్, శ్రీనివాస్, లఖన్, అనురాగ్, ఎం.రమేష్, రాజు, ఎం.శ్రీనివాస్, జే.రాధిక, కే.రాజ శేఖర్, ఏ.రాంసింగ్, ఆర్.దినేష్, రవి కుమార్, టి.లవ్ కుమార్, బి.రాజన్న, శంకర్, సీహెచ్. నీరజ్, అఖిల్, కే.కాశీరాం, ఏఈ సుభాని ఉన్నారు.



బాధ్యతలు స్వీకరించిన నూతన అధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాకు కొత్తగా నియమాకమైన వివిధ శాఖల అధికారులు బుధవారం బాద్యతలను స్వీకరించారు. జిల్లా పరిషత్ సీఈఓగా టీడీ.రత్నమాల, డిప్యూటీ సీఈఓగా ఎం.కలిందిని, డీఆర్‌డీఓగా జి.సాయన్న, డీఆర్‌డీఓ ఏపీడీలుగా సీహెచ్.కుటుంబ రావు, బోనగిరి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిగా శ్రీరాంబట్ల శ్రీలత, ఆదిలాబాద్, ఉట్నూర్ డివిజనల్ పంచాయతీ అధికారులుగా ఎస్.ఫణిందర్‌రావు, ప్రభాకర్ రావులు తమ తమ కార్యాలయ ఛాంబర్లలో బాద్యతలను స్వీకరించారు. వారికి ఆయా కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసి పూలమొక్కలను అందజేసి తమను పరిచయం చేసుకున్నారు.



కలెక్టర్ రాహుల్ రాజ్‌కు మొక్కను అందిస్తున్న నూతన డీఆర్‌డీఓ సాయన్న

బాధ్యతలు స్వీకరించిన బల్దియా నూతన కమిషనర్

ఆదిలాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎండి.ఖమర్ అహ్మద్ బుధవారం బాద్యతలను స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న ఆయనకు మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన బాద్యతలను స్వీకరించారు. పట్టణంలో జరుగుతున్న ఆస్తి పన్ను వసూళ్లు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తీరుపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మెన్, కౌన్సిల్ సభ్యుల సహకారంతో పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆదర్శ మున్సిపాల్టీగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి తనను పరిచయం చేసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ రెవెన్యూ అధికారి జాదవ్ కృష్ణ ఉన్నారు.



మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ అధికారులు

ఘనంగా ముగిసిన సప్తాహ వేడుకలు


నవతెలంగాణ-బేల

సద్గురు బ్రాహ్మలిన్ బాజీ రావ్ బాబా సప్తాహ ముగింపు కార్యక్రమం బుధవారం మండలంలోని చెప్రాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సప్తాహను పురస్కరించుకొని స్థానిక బాజీరావ్ బాబా ఆలయంలో కళశా ఘట స్థాపన చేసి సప్తాహను ప్రారంభించారు. వారం రోజులుగా కొనసాగుతున్న ఈ సప్తాహ కార్యక్రమంలో ప్రతి నిత్యం ఉదయం ప్రభాత ఫెరి, ధ్యాన, కీర్తన, ప్రవచన, హరి పాట్ లాంటి సాంస్కృక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ముగింపు సందర్భంగా జ్ఞానేశ్వర్, నివృతి, సోపాన, ముక్తాబాయి దేవతా మూర్తుల వేషాదారణలో ఉన్న చిన్నారులను రథంపైనా ఉరేగించారు. గ్రామస్తులు రథంతో పాటు బాబా చిత్ర పటాన్ని పల్లకికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన బృందాలు, పదావలి భజన బృందం పాటలతో అలరించారు. శోభాయాత్ర అనంతరం దహిహండి కాళ



అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెస్రం దౌలత్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, యాసం సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, ఏరియల్స్, పీఎఫ్ చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులతో కలిసి నూతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మెన్ ప్రేమేందర్, కమిషనర్ శైలజలు ఆందోళనకారులతో మాట్లాడారు. డిసెంబర్ నెల వేతనం అందిస్తామని, త్వరలోనే జనవరి వేతనం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ నెల వరకు పీఎఫ్ డబ్బులు చెల్లించామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు, ఎరియల్స్, పీఎఫ్ పెండింగ్‌లో ఉన్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ తెలిపారు. డిసెంబర్‌కు సబంధించి బుధవారం సాయంత్రం వరకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ఏప్రిల్ నుంచి పీఎఫ్ చెల్లించలేదని తమకు తెలిసిందన్నారు. కానీ కమిషనర్ మాత్రం డిసెంబర్ పీఎఫ్ చెల్లించామని చెబుతున్నారన్నారు. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు చెల్లించకుండా డిసెంబర్‌ది ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. పీఎఫ్ డబ్బులు చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి గాజేంగుల రాజు, మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కుంటాల రాములు, నాయకులు కాంతారావ్, రవి, రవీందర్, చిన్నయ్య పాల్గొన్నారు.

అయోధ్యకు బయల్దేరిన భక్తులు

నవతెలంగాణ-ఉట్నూర్

అయోధ్యకు బయలుదేరిన ఉట్నూర్ మండల వాసూలు వేళ్లారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ ప్రత్యేక బస్సుకు జెండా ఊపీ ప్రారంభించారు. హిందువులు అయోధ్యకు రామ మందిరాన్ని దర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండేటి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేశవనాథస్వామి గ్రంథాలయం ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలో గల కేశవనాథ స్వామి ఆలయ సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని సంఘం అధ్యక్షులు వైరగడ మనోజ్ అధ్యక్షతన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు వారణాసి లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో గ్రంథాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గ్రంథాలయాల వల్ల కొత్త విషయాలు తెలుస్తాయని తెలిపారు. కాలనీ వాసులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుగుణాకర్ రావు, అభయ్, ప్రదీప్, గోపాల్, వినోద్, పద్మాకర్, అశోక్, నరేష్, తిరుమల్ రావ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-కెరమెరి



మహబూబ్ నగర్ జిల్లా నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ కృష్ణారావును సన్మానించారు. బుధవారం ఎంపీపీ పెందూర్ మోతీరాం, జెడ్పీటీసీ సెడ్మాకి ద్రుపత బాయి శాలువతో సత్కరించి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

రేపటి గ్రామీణ బంద్ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 16న నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎండి చాంద్ పాషా అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిలభారత స్థాయిలో నిర్ణయించాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు టి. శ్రీనివాస్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, పార్టీ పట్టణ నాయకులు వీరన్న, రపల్లి రాజన్న, అఖిల్, అశోక్, నజీర్ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్, ఎంపీడీఓ





నవతెలంగాణ-వాంకిడి

మండలానికి బదిలీపై వచ్చిన తహసల్దార్, ఎంపీడీఓలు బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్‌గా డి రవి, నూతన ఎంపీడీఓగా వివి.వరలక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరలక్ష్మి మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వాంకిడి మండల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ఆర్.మహేందర్ మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు.

మున్సిపల్ కమిషనర్‌గా భుజంగరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా భుజంగరావు బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి ఆర్ఓగా పనిచేస్తున్న ఆయన్ను ఇక్కడికి బదిలీ చేయగా బుధవారం ఈఓ వంశీకృష్ణ, సిబ్బంది సంతోష్, నాగేందర్, వంశీలు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటికి తాత్కాలిక కమిషనర్‌గా కాగజ్‌నగర్ కమిషనర్ అంజన్న అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పూర్తిస్థాయి కమిషనర్ రావడంతో ఆయనకు బాధ్యతలు అప్పగించారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినంతరం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్, అదనపు కలెక్టర్ దీపక్ తివారిలను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ ప్రజలు, అధికారుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నూతన కమిషన్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ



నవతెలంగాణ-బెజ్జూరు

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో అంబేద్కర్ భవనం ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎంపీడీఓ మాధవి భూమిపూజ చేశారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు రావడం అభినందనీయమని ఎంపీడీఓ మాధవి అన్నారు. విగ్రహాలే కాకుండా వారి జీవిత చరిత్రలను ప్రజలకు తెలియజేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మహనీయులు నవ సమాజ స్థాపనకు చేసిన త్యాగలు, ఉద్యమాల గురించి వివరించడంతో పాటు పోటీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్‌రెడ్డి, ఎస్సై విక్రమ్, ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, జావిద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, గౌరవధ్యక్షుడు జాడి దిగంబర్, అధ్యక్షులు దుర్గం శంకర్, ఉపాధ్యక్షులు సామల తిరుపతి, ప్రధాన కార్యదర్శి దుర్గం దేవాజీ, కార్యదర్శులు చిప్పకుర్తి దేవాజీ, కొండగుర్ల నారాయణ, కోశాధికారి కుమ్మరి తిరుపతి, సలహాదారుడు తెలంగాణ జావీద్, మెస్రం రాజారాం, సంతోష్, రాజారాం, శ్రీశైలం పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

- జిల్లా నోడల్ అధికారి నైతం శంకర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పరీక్షలు అంటేనే ఉన్నత స్థాయి అధికారులకు కత్తిమీద సాము లాంటిది. ఎక్కడ ఎటువంటి చిన్న లోపం తలెత్తినా రాష్ట్ర స్థాయి అధికారులకు సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారులపై ఉంటుంది. మౌలిక వసతుల కల్పన, పేపర్ల అందజేత, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం, సిబ్బందిని సిద్ధం చేయడం ఇలా అనేక విధులు నిర్వహిస్తూ పరీక్షలు పూర్తయ్యేంత వరకు నిమిషం విరామం లేకుండా పని చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే జిల్లాలో ఫిబ్రవరి 1 నుండి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కాగా, ప్రధాన పరీక్షలు ఈనెల 28 నుండి ప్రారంభం కానున్నాయి. అవసరమైన సదుపాయాలు, సిబ్బందిని కేటాయించడంలో ఎక్కడ లోటుపాట్లు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని చెబుతున్న ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి నైతం శంకర్ నవతెలంగాణతో మాట్లాడారు. పరీక్షలకు 10423 మంది హాజరు కానుండగా, వీరిలో మొదటి సంవత్సరం 5423 మంది, ద్వితీయ సంవత్సరంలో 5003 మంది విద్యార్థులున్నారు. జిల్లాలో మూడు సెంటర్ల కంటే అధికంగా ఉన్న రెండు ప్రాంతాల్లో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లో కస్టోడియన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వీటిలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయగా, ప్రయివేటు కళాశాలలు 2, ఆదర్శ పాఠశాలలు 2 , రెండు గిరిజన సంక్షేమ శాఖ కళాశాలలలో, ఎంజేపీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒకటి ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి సెంటర్‌కు ఒక చీఫ్ సూపరిండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమించామన్నారు. ఎక్కడ కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సభ్యులతో ఒక్కో టీమ్ చొప్పున రెండు సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అన్ని కేంద్రాల్లో వసతులను ముందుగానే తెలుసుకుంటు లోటుపాట్లను సవరిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు సూచనల మేరకు పరీక్ష ప్రారంభమైన తర్వాత 15 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని విద్యార్థులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాయాలని, దాని కోసం పరీక్ష కేంద్రానికి 30 నిమిషాలు ముందుగానే చేరుకోవాలన్నారు. జిల్లాలోని పరీక్ష రాసే విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఆర్ఎస్‌పీ అరెస్టు అప్రజాస్వామికం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దుర్గం ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మైనార్టీ దళితులకు అండగా నిలిచి వారి పక్షాన పోరాటం చేస్తున్నందుకు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, దీనిని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని బీఎస్పీ రాష్ట్ర కమిటీ యువజన వ్యవహారాల నాయకుడు దుర్గం ప్రవీన్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పెల్లి మండలం జన్వాడ గ్రామంలో పెద్దసంఖ్యలో ఆర్ఎస్ఎస్ బృందాలు, గ్రామంలోని మెటడిస్టు చర్చిపై దాడిచేసి చర్చిని ధ్వంసం చేస్తూ అక్కడున్న దళితులపై కర్రలతో, ఇనుప రాడ్లతో దాడిచేయడాన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దళితులపై దాడి జరుగుతుంటే పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని..? ప్రశ్నించారు. ఈ దాడిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారని, వారికి మద్దతుగా నిలిచిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. బాధితులను పరామర్శించడం, వారికి జరిగిన అన్యాయాలకు బాసటగా నిలబడడానికి వెళ్లినందుకు ప్రభుత్వం అరెస్టు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమంటూ, వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో అల్పసంఖ్యాక దళిత మైనార్టీలకు వారి సంస్థలను మతపరమైన దేవాలయాలు కట్టుకొనే వెసులుబాటు ఉన్నప్పటికీ ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే రాహుల్‌గాంధీ భారత్ జోడో అంటున్నారని, మరోవైపు తెలంగాణలో చర్చిలను ధ్వంసం చేసి మైనార్టీలు, దళితులపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ బీఎస్పీ గ్రామ అధ్యక్షుడు సిద్ధార్థ్, తాలుకా యూత్ కోఆర్డినేటర్ అస్లాం, నాయకులు డోంగ్రె శుభం, వాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

రైతు బీమా అన్నదాతకు ధీమా

- మండలంలో 228 మందికి రైతు కుటుంబాలకు లబ్ధి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



మేకల బాపుకు రైతుబీమా ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్(ఫైల్)

దేశానికి వెన్నుముక అయిన రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఒకటి రైతు బీమా. ఈ పథకం కింద రైతులు ఎవరైనా అనుకొని ప్రమాదం వల్ల మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం వస్తుంది. ప్రభుత్వమే ఎల్ఐసీ ప్రీమియం చెల్లించి మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రమాద బీమా సొమ్ము అందిస్తోంది. ప్రభుత్వం రైతుల పేరిట చెల్లించిన సదరు ప్రీమియం గత ఆగస్టు 14 నుంచి బీమా అమలులోకి వచ్చి, తిరిగి ఈ ఏడాది ఆగస్టు 13న ముగుస్తుంది. ఒకసారి చెల్లించిన రైతు బీమా ప్రీమియం ప్రతిఏటా ప్రభుత్వమే రెన్యూవల్ చేస్తుంది. జులై 15 నుంచి నూతన పట్టాదారులకు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అవకాశం కల్పించింది.

దరఖాస్తు ఇలా

కొనుగోలు చేసిన లేక తమపేరున మార్పిడి చేసుకున్న వ్యవసాయ భూమిని ధరణిలో పట్టా చేయించుకున్న 18 నుంచి 58 సంవత్సరాల వయస్సు గల రైతులు ఈ బీమా పథకానికి అర్హులు. ఇందుకు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నకలు కాపీలను స్థానికంగా ఉండే ఏఈఓలకు అందించాల్సి ఉంటుంది. వారు వ్యవసాయ శాఖ సైట్‌లో వారి ఐడీల ద్వారా లాగిన్ అయి సంబంధిత రైతుల వివరాలను నమోదు చేస్తారు. వీరికి ప్రభుత్వమే ఏటా ప్రీమియం చెల్లిస్తుంది. ఇందుకు వ్యవసాయ అధికారులు సైతం రైతు చనిపోతే బాధిత కుటుంబీకులను కలిసి కావాల్సిన ధృవీకరణ పత్రాలు సేకరించి పది రోజుల్లో బీమా నగదు అందించేలా కృషి చేస్తున్నారు.

కాగజ్‌నగర్ మండలంలో రైతులు 11, 325 మంది ఉండగా రైతు బీమాకు 6707 మంది అర్హులున్నారు. 2018 నుంచి 2024 నేటి వరకు 228 మంది రైతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల బీమా నగదును సంబంధిత నామినీ ఖాతాల్లో జమ చేశారు.

కూతురి వివాహానికి ఉపయోగపడ్డాయి

-మేకల బాపు, సార్సాల, కాగజ్‌నగర్

నా భార్య మేకల పెంటక్క మరణించడంతో వ్యవసాయ అధికారులు వచ్చి కావాల్సిన పత్రాలను సేకరించి పది రోజుల్లో బీమా నగదు అందించారు. రైతు బీమా డబ్బులని కూతురి వివాహానికి ఉపయోగించుకున్నా. మిగిలిన డబ్బులను వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు కొనుకున్న. వ్యవసాయ శాఖ అధికారులు 10 రోజులల్లో బీమా డబ్బులు జమ చేశారు. ఎలాంటి ఇబ్బందీ కలగకుండా వ్యవసాయాధికారి, విస్తరణాధికారి డాక్యుమెంట్స్ పంపించి కుటుంబానికీ భరోసా ఇచ్చారు.

అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

-రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి, కాగజ్‌నగర్



ప్రభుత్వం కల్పించిన రైతు బీమా సదుపాయం పేదరైతు కుటుంబాలకు ఎంతగానో భరోసా ఇస్తుంది. రూ.5 లక్షలు చెల్లిస్తుండటంతో కష్టకాలంలో ఆర్థిక అవసరాలు తీరే అవకాశం ఉంటుంది. అర్హులైన ప్రతి రైతు సమీప రైతు వేదికలోని ఏఈఓలను కలిసి సంబంధిత ధృవపత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి.

సరస్వతీ శిశుమందిర్‌లో వసంత పంచమి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

పట్టణంలోని ఆదర్శనగర్, ద్వారకానగర్ ఏరియాల్లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో బుధవారం మాఘ శుద్ధ పంచమి సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత, రూరల్ సీఐ నాగరాజు, సభ్యులు కొండూరి రాజయ్య, భారతి, రంగస్వామి, సమితి అధ్యక్షులు డాక్టర్ దామోదర్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పూర్వవిద్యార్థి అంబాల పవన్ పాఠశాలకు కలర్ జిరాక్స్ ప్రింటర్ బహూకరించారు.



రెబ్బెనలో..

రెబ్బెన : మండలంలోని ఎస్‌వీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు చేసి అక్షరాభ్యాసం చేయించారు. ముందుగా వేద పండితులు సిరుపురం గురువయ్య మంత్రోచ్ఛరణ నడుమ పూజాది కార్యక్రమాలు జరిగాయి.

వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. బుధవారం ఎన్ఐసీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అవసరమయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను ఆయా శాఖల నుండి సేకరించి అర్హులైన వారి వివరాలను ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా పోర్టల్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, ఎన్ఐసీ ఇన్‌చార్జి శ్రీకాంత్‌ను ఆదేశించారు. ప్రతి శాఖ నుండి అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను సేకరించి నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు పెడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-సిర్పూర్(టి)

రైతులు, వన్యప్రాణుల వేటగాళ్లపంట పొలాలు, అటవీ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దీకొండ రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని చుంచుపెల్లి గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల కోసం వేటగాళ్లు, పంట పొలాల్లో రైతులు విద్యుత్ తీగలు అమరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడం వల్ల జంతువులు, మనుషులకు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. ఇటీవల గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీన్ కుంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారంలో విధి నిర్వహణలో విద్యుత్ తీగలు తగిలి మృతిచెందడం కలిచివేసిందన్నారు. ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడే వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైన విద్యుత్ తీగలు అమర్చితే ఇలాంటి వారి సమాచారం పోలీసులకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, విద్యుత్ తీగలు వినియోగిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే వారిపై కూడా కేసు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చుంచుపెల్లి గ్రామంలో యువతకు వాలీబాల్, నెట్ పంపిణీ చేశారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు విస్మరించిన కేంద్రం ప్రభుత్వం

నవతెలంగాణ-రామగుండం

ఎన్నికల్లో గెలిస్తే నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను అదపులోకి తీసుకువస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ, బీజేపీ ఆ హామీలను విస్మరించారని సీఐటీయూ నాయ కులు ఆరోపించారు. ఫిబ్రవరి 16న చేపట్టిని గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని బుధవారం రామగుండంలోని ఇందిరమ్మ కాలనీలో చేపట్టిన కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మిక సంఘాల జాయింట్ ఫోరం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన కార్మిక సమ్మె- గ్రామీణ భారత్‌బందులో ప్రజలంతా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రెడ్ ఎన్ భిక్షపతి, సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి, సభ్యులు కామ్రేడ్లు అక్కపాక శంకర్, రవీందర్, శ్రీనివాసరెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు

నేడు గృహజ్యోతి పథకానికి వివరాల సేకరణ

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కమాన గ్రామ పంచాయతీలోని ప్రజలు గురువారం రైతువేదికలో విద్యుత్ శాఖ అధికారులు ఉదయం 10 గంటలకు గృహజ్యోతి పథకానికి సంబంధించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందని ఎంపీటీసీ ప్రవీన్ తెలిపారు. ప్రజలందరు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు రైతువేదికలో అధికారులకు ఆధార్, రేషన్‌కార్డు, కరెంట్ బిల్లు, ఫోన్ నెంబర్ తదితర వివరాలను తెలియజేయలన్నారు.

డీటీకి మద్దతుగా రేషన్ డీలర్ల సంఘం

ఆసిఫాబాద్: ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీకి మద్దతుగా వాంకిడి రేషన్ డీలర్ల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్ రత్నం రేఖ డీటీపై నిరాధార ఆరోపణలు చేస్తుందన్నారు. డీటీ తన రోజువారి విధుల్లో భాగంగా రేషన్ దుకాణాలు తనిఖీ చేస్తున్నారని అంతేగాని వ్యక్తిగత ఇబ్బందులు పెట్టడానికి కాదన్నారు. రేఖ తన ఆరోపణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

రేపటి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వాంకిడి

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తిరుపతి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జిన్నింగు మిల్లులో కార్మికులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కేంద్రంలోని బీజేపీ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.

ఇన్‌స్పైర్ మానక్ అవార్డుకు ఎంపికైన సీఓఈ విద్యార్థులు

నవతెలంగాణ-తాండూర్

ఇన్‌స్పైర్ మానక్ అవార్డ్‌కు బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. జాతీయ స్థాయిలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు తాము చేసిన వినూత్న ఆవిష్కరణలు ప్రత్యేక పోర్టల్ లో ఎంపికకు పంపించగా ముగ్గురు విద్యార్థుల ఆవిష్కరణలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. గురుకులం నుంచి 5 మంది విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయుడు కొక్కుల రాజేశ్వర్ సహాయంతో పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోగా కోల శశి వరుణ్, కొండగొర్ల అరుణ్ సందేశ్, ఎలుకటూరి శ్రీవిఘ్నాన్ ప్రాజెక్టులు ఎంపికయ్యాయని తెలిపారు. 14 ప్రాజెక్టులు ఎంపిక ఆదిలాబాద్ రీజియన్‌లోని సాంఘిక సంక్షేమ గురుకులాల నుండి 14 మంది విద్యార్థులు ఈ అవార్డ్‌కు ఎంపికైనట్లు ఆయన వివరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | ఫిబ్రవరి 15, 2024 | www.navatelangana.com

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కబడ్డీ క్లబ్ ఏర్పాటు

నవతెలంగాణ-నస్పూర్

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కబడ్డీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు పెంచాల శ్రీధర్, కార్యదర్శి కార్తీక్, కోశాధికారి రవీందర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ లక్ష్య సాధన కబడ్డీ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువ ఉన్న వారికి క్లబ్ బాధ్యతలు అప్పగించడం బాధ్యతగా భావిస్తామన్నారు. క్రీడల పట్ల మక్కువ కలిగిన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. క్రీడాకారుల బాధ్యతను మాకు అందించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్సై రామన్ కుమార్, కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ చంద్రశేఖర్, అథ్లెటిక్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఈ లింగయ్య, సాధన ఎక్సెలెన్సియ ప్రిన్సిపాల్ నరేష్, క్లబ్ సభ్యులు మంతెన సమ్మయ్య, సురేష్, రాజేశం, కిరణ్, సదానందం, రాము పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-నస్పూర్

పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్లకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వారికి పెండింగ్ వేతనాలు త్వరగా చెల్లించాలని ఐఎఫ్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా దళిత అభివృద్ధి శాఖ(ఎస్సీడీడీ) పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్‌కు గత 4 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, 30, 31 రోజులు విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్స్‌కు 4 నెలల వేతనాలు చెల్లించకుంటే ఎలా పని చేస్తారో సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. నెలకు కేవలం రూ.6500, 8500,10,000 జీతంతో జీవిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్స్‌కు ప్రతినెల వేతనాలు చెల్లించడంలేదన్నారు. ఇది అత్యంత దుర్మార్గమని, అలాగే పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్స్‌కు కనీస వేతనాలు జీఓ నెం.60 ప్రకారం రూ.15,600 చెల్లించడం లేదని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా మంచిర్యాల జిల్లాలోని ఎస్సీ పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంపత్, ఎల్లబెల్లి రాజేశ్వరి, పోరండ్ల లక్ష్మి అనిత, సునీత, తోకల లక్ష్మి, లావణ్య, సత్య పాల్గొన్నారు.

మొదటి దశ ఈవీఎంల తనిఖీ పూర్తి

నవతెలంగాణ-నస్పూర్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి దశ ఈవీఎంల తనిఖీ ప్రక్రియ పూర్తి చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల ఈవీఎం గోదాములో మొదటి దశ తనిఖీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వాహణలో భాగంగా గత 10 రోజులుగా తనిఖీ కొనసాగుతుందని, జిల్లాలో 1074 బ్యాలెట్ యూనిట్లు, 963 కంట్రోల్ యూనిట్లు, 1080 వీవీ ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటి దశ తనిఖీలో 1063 బ్యాలెట్ యూనిట్లు, 960 కంట్రోల్ యూనిట్లు, 1079 వీవీ ప్యాట్లను పరీక్షించి సక్రమంగా ఉన్నాయని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



నేడే ఓరియంట్ కంపెనీ మైనింగ్ లీజుపై ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీకి సంబంధించి మైనింగ్' లీజు కోసం గురువారం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ ప్రతి సారి ప్రజాభిప్రాయ సేకరణలో ఉపాధి కల్పిస్తామని, అభివృద్ధి చేస్తామని మాట ఇస్తూ మైనింగ్ లీజును పొందుతూ మోసం చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. టీఎస్ పీసీబీ నిజామాబాద్ వారిచే



నిర్వహించే టీఎస్ఎండీసీ హైదరాబాద్ వారి 588.26 హెక్టార్ల మైనింగ్ లీజుకు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంపై స్థానిక ప్రజలు తీవ్రవ్యతిరేకతతో ఉన్నారు. స్థానికులకు ఇప్పటి వరకు ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వలేదని, అభివృద్ధి కూడా ఏమీ చేయలేదని పేర్కొంటున్నారు. కార్మికులకు సెలువు ఇచ్చి వారిని ప్రజాభిప్రాయ సేకరణకు హాజరయ్యే విధంగా చూసి దీని ద్వారా ప్రజాభిప్రాయ సేకరణను విజయవంతం చేసుకునేందుకు కుట్ర చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. తమ సమస్యలను పరిష్కారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయం

నవతెలంగాణ-జన్నారం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అదిష్టానం నిర్ణయించిన ఎంపీ అభ్యర్థికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమానముగా ఇస్తామని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు సుభాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రాజన్న, పట్టణ అధ్యక్షుడు దుమల రమేష్, సాదు పాషా, ఎండీ రియా సత్ అలీ, ఎండీ



మహమూద్, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏండీ రియాజొ ద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫసీఉల్లా పాల్గొన్నారు.

రేపు జడ్పీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నస్పూర్

జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు జడ్పీ సీఈఓ గణపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

కలప రవాణా చేసిన వ్యక్తికి 14 రోజుల జైలు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ముడితే నర్సయ్యకు లక్షెట్టిపేట్ కోర్టు జడ్జి బుధవారం 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్టు తాళ్లపేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. ముడితే నరసయ్య తాళ్లపేట అటవీ రేంజ్ పరిధిలోని మల్యాల అడవిలో టేకు చెట్లను నరికి కలపను అక్రమ రవాణా చేస్తున్నారని రుజువైందన్నారు. దీంతో అతనికి శిక్ష విధించినట్లు తెలిపారు.

ముత్యంపల్లిలో స్మారక క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లి క్రీడా మైదానంలో షారుక్ ఖాన్ జ్ఞాపకార్థం స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మొత్తం టోర్నీలో 16 జట్లు పాల్గొనగా తాటిగూడ, కాసిపేట రాంపేజ్ జట్లు ఫైనల్లో తలపడగా కాసిపేట రాంపేజ్ మొదటి బహుమతి సాధించగా తాటిగూడ జట్టు రెండో బహుమతి సాధించింది. మొదటి బహుమతికి రూ.8000 నగదు ట్రోఫీని అందించారు. రెండో జట్టుకు రూ.4000 నగదు, ట్రోఫీలను అందించారు. మొదటి బహుమతి గెలిచిన కాసిపేట రాంపేజ్ జట్టు గెలుపొందిన రూ.8000 నగదు బహుమతిని షారూఖ్ ఖాన్ కుటుంబానికి తమ వంతు సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి, కనుకుల రాకేశ్, మైదం రమేశ్, జాడి శివ పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మందమర్రి

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా మందమర్రి సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బుధవారం వేదపండితులు అనంతచారి చేతుల మీదుగా 40 మంది చిన్నారులకు అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం అధిక సంఖ్యలో పిల్లల అక్షరాభ్యాసం జరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అక్షరాభ్యాసం పురస్కరించుకొని బత్తుల సతీష్ చిన్నారులకి పూజ సామాగ్రి, పండ్లు, పుస్తకాలు పాఠశాల విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు అందజేసారు. కార్యక్రమం విజయవంతం అవ్వడం పట్ల పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, అధ్యక్షుడు బండారు సూరిబాబు, ప్రబారి సూరం లక్ష్మీనారాయణ, బత్తుల సతీష్, తోట రమేష్, ప్రధాన చార్యులు కట్ట శిరీష, ఆచార్య బృందం సంతోషం వ్యక్తం చేశారు.



ఘనంగా వసంత పంచమి వేడుకలు



నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిచారు. మంచిర్యాల పట్టణంలోని నారాయణ హై స్కూల్లో వసంత పంచమి వేడుకల సందర్భంగా 50 మంది చిన్నారులకు పాఠశాల ప్రిన్సిపాల్ మడిషెటి కవిత అక్షరభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్స్ సరస్వతి దేవి చిత్ర పటం వద్ద ఉంచి పూజలు నిర్వహించి వారికీ అందించారు. ఈ కార్యక్రమలో ఏజీఎం చైతన్య రావు, ఏఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి బోనాలు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకుని బుధవారం ఆర్కే-1ఏ గని సమీపంలోని పోచమ్మ గుడి వద్ద బోనాల కార్యక్రమం నిర్వహించారు. పూజారి దులం కనకయ్య ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించి సమ్మక్క జాతరను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, ఆర్కే ఓసీపీ ఏజెంట్ గోవిందరావు, ఆర్కే-1ఏ గని మేనేజర్ జయంత్ కుమార్, కేకే-5 గని వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.కార్తీక్, ఏఐటీయూసీ నాయకులు సలెంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఎండీ అక్బర్ అలీ పాల్గొన్నారు.

ఎంపీడీఓగా శశికళ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జన్నారం

ఎంపీడీఓగా శశికళ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన అరుణ రాణి దిలావార్‌పూర్ మండలానికి బదిలీపై వెళ్లడంతో, ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన శశికళ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి, ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

కుష్టు నివారణపై అవగాహన



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం కుష్టు వ్యాధి నివారణపై వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినిలకు పరీక్షల ద్వారా వారిలో ఉన్న భయాన్ని తొలగించేందుకు వారికి ప్రేరణ కలిగించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శివకుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, ఏఎన్ఎం మంగ, ఆశా వర్కర్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమ రాణి, తిరుపతి, రవళి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కవ్వాల్ టైగర్ జోన్‌ను సందర్శించిన ట్రైనింగ్ ఎఫ్ఎస్ఓలు

నవతెలంగాణ-జన్నారం

హైదరాబాదులోని దూలపల్లి అకాడమీకి చెందిన 22వ బ్యాచ్ శిక్షణ ఎఫ్ఎస్ఓలు బుధవారం కవ్వాల్ టైగర్ జోన్ సందర్శించారు. వారిని స్థానిక ఎఫ్ఆర్ఓ సుష్మారావు, కవ్వాల్ టైగర్ జోన్ అడవిలోకి తీసుకువెళ్లి, అడవిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, గ్రాస్ ప్లాంట్ల నిర్వహణ, జంతువుల నీటి తొట్టెల నిర్వహణ, బాక్స్ కల్వెట్ల మెయింటెనెన్స్, సఫారీ వాహనాల నిర్వహణ, తదితర అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో దూలపల్లి అకాడమికి చెందిన 16 మంది శిక్షణ ఎఫ్ఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నారం, రేంజ్ అటవీ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని స్లేట్ ఎక్సెలెన్స్ పాఠశాలలో, రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్లో కలమడుగులోని వివేకానంద పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా.. పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను(2024-25) అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, అమరగుండ సతీష్, డీన్ హేమలత షిండే పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా మేకల సంతోష్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. శ్రీరాంపూర్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన రాజేష్ రామగుండం వీఆర్‌గా బదిలీ కాగా నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో రెండో ఎస్ఐగా విధులు నిర్వహించిన సంతోష్ శ్రీరాంపూర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శ్రీరాంపూర్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా సత్యనారాయణ సింగ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానం చేశారు.

ఎస్సైగా గోపతి నరేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-హాజీపూర్

హాజీపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా గోపతి సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ నరేష్ రామగుండం కమిషనరేట్ బదిలీ అయ్యారు.

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ తహసీల్దార్‌గా పిప్పరి శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నస్పూర్‌లో విధులు నిర్వహించిన వనజారెడ్డి జైపూర్‌కు బదిలీ కాగా, ఆమె స్థానంలో జయశంకర్ భూపాలపల్లిలో పనిచేసిన శ్రీనివాస్ నస్పూర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జన్నారం: మండల నూతన తహసీల్దార్‌గా రాజా మనోహర్‌రెడ్డి బుధవారం బాధితులను స్వీకరించారు. గతంలో జన్నారంలో పనిచేసిన వేణుగోపాల్ మంచిర్యాల జిల్లా, కలెక్టరేట్ డీఎస్ఓగా బదిలీపై వెళ్లగా జగిత్యాల జిల్లాకు చెందిన మనోహర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. బదిలీపై వెళ్లిన తహసీల్దార్ వేణుగోపాల్‌ను రామ్మోహన్ రావు, ఆర్ఐ భానుచందర్ ఆధ్వర్యంలో కార్యాలయంలో శాలువా పూలమాలతో సత్కరించారు. అతను మండలానికి చేసిన సేవలను కొనియాడారు.

నాగోబా టోర్నీలో దేవాపూర్ జట్టు విజయం

నవతెలంగాణ-కాసిపేట



నాగోబా దేవస్థానం, జాతర నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో కాసిపేట మండలంలోని దేవాపూర్ జట్టు మొదటి బహుమతి సాధించారు. ఈ మేరకు ముఖ్య అతిధులతో బహుమతి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ గౌరవాధ్యక్షుడు ఆత్రం జంగు, సిడం తిరుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-జన్నారం

యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం సీనియర్ నాయకులు రాజశేఖర్, ఎంపీటీసీ మత్స్య శంకరయ్య అన్నారు. బుధవారం మండలంలోని లొత్తోరే గిరిజన గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ను వారు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు. క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇసాక్, దాముక కరుణాకర్, కంఢ్ల చంద్రయ్య, నాయిని రమేష్‌గౌడ్, బాద్‌షా పటేల్, మాజీ సర్పంచ్ నర్సింగ్, ఉపసర్పంచ్ శంకర్ నాయక్, యశ్వంత్, జగదీష్ పాల్గొన్నారు.



కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-జన్నారం

వర్షాకాలం రాకముందే కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని, ప్రాజెక్టు ప్రమాదానికి గురికాకుండా చూసి రైతుల పంట పొలాలకు రెండు పంటలకు నీరు అందించాలని నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత అన్నారు. ఆయన బుధవారం కడెం ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న వర్షాకాలం రాకమునుపే కడెం ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తిచేసి ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఆయకట్టు సామర్థ్యం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అధిక వర్షాలతో ఎగువప్రాంతంలో వరద ప్రవాహంవల్ల జరిగే ప్రమాదాలను ముందుగానే అంచనావేసి కడెం ప్రాజెక్ట్ నీటి సామర్థ్యన్ని పెంచేదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు కింది రైతులను ఆదుకోవాలని కోరారు.

పోచమ్మకి బోనాలు సమర్పించిన జీఎం

నవతెలంగాణ-మందమర్రి



ఆర్కే-1ఏ గని పోచమ్మకి ఏరియా జీఎం బోనాలు సమర్పించారు. సమ్మక్క సారక్క జాతర పురస్కరించుకొని ఆర్కే-1ఏ గని పోచమ్మ గుడి వద్ద బుధవారం ఏరియా జీఎం మనోహర్ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క సారక్క జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఓసీపీ ఏజెంట్ ఎం గోవిందరావు, ఆర్కే-1ఏ గని మేనేజర్ బి జయంత్ కుమార్, కేకే-5 వెల్ఫేర్ అధికారి ఎం కార్తీక్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు సలెంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఎండీ అక్బర్ అలి, పూజారి దులం కనకయ్య పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కోమటిచేను గ్రామంలో భార్య, కొడుకుపై భర్త హత్యకు ప్రయత్నించినట్లు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గంగారాం తెలిపారు. కోమటిచేను గ్రామానికి చెందిన గెడం వసంత, తన కొడుకుతో కలిసి బుధవారం ఉదయం రేకుల షెడ్డులో నిద్రిపోతుండగా తన భర్త వెంకటేశ్వర్ డిజిల్ పోసి నిప్పుపెట్టి చంపే ప్రయత్నం చేశాడని భార్య వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక తవక్కల్ హై స్కూల్ పాఠశాల ప్రాంగణంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వసంత పంచమి సందర్భముగా సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సుంకిడిలో సంక్షేమ భవనం నిర్మాణం

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని సుంకిడి గ్రామంలో ఎమ్మెల్సీ నిధులు రూ.5లక్షలతో సంక్షేమ సంఘ భవనానికి బుధవారం జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, ఎంపీటీసీ వెంకన్న, మాల సంఘం అధ్యక్షులు నడిపన్న, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫరూక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గణేష్, సుభాష్, లింగన్న, భూమన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బీజేపీ శాసనసభాపక్ష నేతగా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పట్ల మరింతగా పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అద్వాల రమేష్, సర్పంచ్ ముత్యంరెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ జీవన్‌రెడ్డి, యూత్ నాయకులు గాండ్ల చిన్నయ్య పాల్గొన్నారు.

పుల్వామ అమర జవాన్లకు నివాళి



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

పుల్వామ అమర జవాన్ల ఆత్మశాంతిని ఆకాంక్షిస్తూ బుధవారం ఇండియన్ మోక్షిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని విజేత హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ విద్యాసాగర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మోక్షిత డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్లు డొంగ్రి సంతోష్, దుర్గం రాకేష్, రిటైర్డ్ ఆర్మీ జవాన్లు నయిమ్, శివ, రాజ్ కమలాకర్‌రెడ్డి, ఎనగంటి భిక్షపతి, ఏటుకూరి శ్రీనివాసరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో..

2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రమూకల దాడిలో 40 మంది భారత వీరజవాన్లు బలైన రోజును పురస్కరించుకుని పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో వీర జవాన్లకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు కలికోట రమణయ్య, ఎల్లాగౌడ్, ఎఎస్ఆర్ మూర్తి, నాగేశ్వరరావు, వాహబ్, దేవయ్య, తూడూరి ప్రకాష్ పాల్గొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీనివాసులు

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాసులు బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలోముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం రామగుండం కమిషనరేట్‌లోని సిపి ఛాంబర్‌లో ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులును మంచిర్యాల డీసీపీ సధర్ కేకన్, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ, ఏసీపీలతోపోలీస్ కమిషనర్ సమీక్ష నిర్వహించి, రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు, ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయనే తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారం రాధమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ముత్తారం మాజీ జడ్పీటీసీలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్‌రావు, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ పాషా, లక్కం ప్రభాకర్, బుచ్చంరావు, మండల రవీందర్, తోడేటి శశి కుమార్, మూగ రవీందర్, ఆకోజ్ అశోక్, దొడ్ల మల్లయ్య, తోట సమ్మయ్య లక్కం రాజు, సాద స్వామి, జావిద్ తదితరులున్నారు.

శుభకార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం మండల కేంద్రంలో రాపల్లి మహేష్ గంగా దంపతులు బుధవారం చేపట్టిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కోల విజయ్ తదితరులున్నారు.

ముత్తారం ఎంపిడిఓగా జి.లలిత

నవతెలంగాణ-ముత్తారం:

ముత్తారం నూతన ఎంపిడిఓగా జి.లలిత బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వర్తించిన కలికోట శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో పాలకుర్తి ఎంపిడిఓగా కొనసాగుతున్న జి.లలితను ముత్తారం ఎంపిడిఓగా బదిలీ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ కాగా, ఈ మేరకు ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మల్యాల

అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే..మల్యాల మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన అమ్ముల సుజాత (56) అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఈనెల 14, బుధవారం బాత్‌రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు మల్యాల ఎస్ఐ రహీం తెలిపారు.

మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ముత్తారం

గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం డిగ్రీ కాలేజీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంథని డివిజన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరిఖనిలోని సింగరేణి వైద్య కళాశాలలో సీనియర్లు రెచ్చిపోయారని, అర్ధరాత్రి జూనియర్ల హాస్టల్ రూమ్‌లలోకి చొరబడి వేధింపులకు గురిచేశారని, ఇద్దరు విద్యార్థులకు గుండ కొట్టి, మీసాలు తొలగించారని, సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ర్యాగింగ్ పేరుతో సీనియర్లు చేస్తున్న వేధింపులను అధ్యాపకులు చూస్తూ పట్టించుకోక పోవడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఇలాంటి ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టి సామ్రాజ్య వాద విష సంస్కృతికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు చేయాలని, ర్యాగింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీజ, రమ్య కావేరి, సుష్మ, నర్మదా, సౌమ్య, సంగీత, జయశ్రీ, అంకితలు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి

వేడుకలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 20న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, బంజారా కమిటీ సభ్యులతో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా సాంప్రదాయ పూజ కార్యక్రమాలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. షామియానాలు, బారికేడింగ్, భోజనం, మరుగుదొడ్లు, తాగునీరు, వైద్యసేవలు, సౌండ్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులకు కేటాయించడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీరు, మొబైల్ టాయిలెట్ బాస్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, వాహన పార్కింగ్‌ల ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో





ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్త, ఆర్డీఓ స్రవంతి, మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైనికుల ప్రాణాల త్యాగాలు స్మరించుకోవాలి



అమర సైనికుని భార్యను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే, సనాతన హిందూ ఉత్సవ సమితి నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశ రక్షణ కోసం సైనికులు ప్రాణాలను త్యాగం చేస్తున్నారని, వారిని స్మరించుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. బుధవారం సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్గిల్ పార్కులోని అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. దేశానికి వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటు నినాదాలు చేశారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన అరవీరుడు రవి భార్య స్వప్నను శాలువతో సత్కరించారు. అనంతరం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ వీర మరణం పొందిన సైనికుల త్యాగలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. దేశ భక్తితో పాటు రక్షణకు ప్రతి ఒక్క యువత కృషి చేయాలన్నారు. పుల్వామా దాడిలో 43 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణ త్యాగం చేసి దేశ సార్వభౌమత్వాన్ని నెలబెట్టారన్నారు. దేశానికి వారు చేసిన మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, సూర్యకాంత్, మాజీ సైనికులు శంకర్ దాస్, కెప్టెన్ మజార్, శ్రీహరి, దేవన్న ఉన్నారు.

పాఠశాలకు మరమ్మతులు చేయాలి

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని మర్తిడి గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు సంబంధిత ప్రత్యేక అధికారిని కోరారు. బుధవారం మర్తిడి గ్రామస్తులు శిథిలావస్థలో ఉన్న పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆ పాఠశాలకు వెళ్లలేని పరిస్థితిలో రెండు కిలోమీటర్ల దూరంలోని సలుగుపెల్లి పాఠశాలకు కాలినడకన వెళ్తున్నారని తెలిపారు. పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీని అరికట్టాలని, విరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేయాలని కోరారు. కరెంటు సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఏఈ అంజన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.



శిథిలావస్థలో ఉన్న పాఠశాల



ఏఈతో మాట్లాడుతున్న గ్రామస్తులు

ఘనంగా వసంత పంచమి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వసంత పంచమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బుధవారం ఆలయాలు కొత్త శోభను సంతరించుకున్నాయి. సరస్వతీ శిశుమందిర్‌లో సరస్వతి మాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, పాఠశాల కమిటీ కార్యదర్శి వేణుగోపాల్ సహకార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు. అలాగే సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపటారు. పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

పెంచికల్‌పేట్ : మండలంలోని ఎలుకపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వసంతపంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాన్ని ఐటీడీఏ సూపర్‌వైజర్ అకీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. 20 మంది పిల్లలకు అక్షరభ్యాసం చేశారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రాన్ని బెలూన్లతో అలంకరించి వసంతపంచమి సందర్భంగా చదువుల తల్లి సరస్వతికి పూజలు చేశారు. అనంతరం వేదపండితులు వసంత పంచమి వేడుకల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ప్రవీన్, ఎంపీడీఓ రమేష్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్



పెంచికల్‌పేట్

నేడే సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-ఉట్నూర్

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించనున్నట్టు పవార్ గంగారాం నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాల్ జంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బంజార కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుల గురు సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు.

నూతన ప్రయివేట్ పాఠశాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-కథలాపూర్

మండల కేంద్రంలో నూతన ప్రయివేట్ పాఠశాల భవనానికి మండల రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేణు, తిరుపతిరెడ్డి, వెలిచాల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మర్రవ్వ ఆలయానికి హుండీ బహూకరణ

నవతెలంగాణ - కథలాపూర్

కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేటలోని ప్రసిద్ధ మర్రవ్వ ఆలయానిక కొనాపూర్ గ్రామానికి చెందిన బెజ్జరపు శ్రీరాములు శాంత దంపతులు, కుటుంబ సభ్యులు రూ.35వేల విలువైన హుండిని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ, పెద్దలు లోక బాపురెడ్డి, ప్రతాప్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రాము, ఆలయ పూజారి , గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్చ్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-పెద్దపల్లిటౌన్

2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌ల దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోని విద్యార్థులు అందరూ వారి అర్హతలతో బట్టి ఉపకార వేతనాలనుhttps:// telan-ganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. విద్యార్థులు దరఖాస్తు చేసు కునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని తెలిపారు.

28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

ఈనెల28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల్లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కి రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ పథకంలో భాగంగా ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిం చడం జరుగుతుందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కి రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజనంతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను విద్యార్థికి 42 వేల చొప్పున, నాన్- రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలకు గాను ప్రతీ విద్యార్థికి 28 వేల చొప్పున చెల్లించనున్నట్టు తెలిపారు. దరఖాస్తు ఫారంల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-గోదావరిఖని

సమ్మక్క సారలమ్మ జాతర సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం గోదావరి వద్ద సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ... సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో కోరుకంటి పూజలు

నవతెలంగాణ-గోదావరిఖని

రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలో చెరుకుతోట వంశస్థులు నిర్మించి ప్రాణ ప్రతిష్ట చేసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిరుపతి నాయక్, జూల రాజు, ఆవునూరి రాజేష్, ప్రశాంత్, గ్రామస్తులు, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

అంతర్గాం ఎంపీడీవోగా ఎం.ఎ.అలీం

నవతెలంగాణ-గోదావరిఖని

అంతర్గాం ఎంపిడిఓగా ఎం.ఎ.అలీం బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ ఎం.ఎ.అలీంను సూపరింటెండెంట్ ఎం.కరుణాకర్, మండల పరిషత్ అధికారులు కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.

పెద్దపల్లి టికెట్‌ను కేటాయించాలి

నవతెలంగాణ-గోదావరిఖని

బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని బిజెపి నాయకులు అయోధ్య రవీందర్ బుధవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి దరఖాస్తును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడిగొప్పుల రాజు, సోను, మధు, బంటి, అనిల్ తదితరులున్నారు.

జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

నవతెలంగాణ-ముత్తారం:

జాతీయ రహదారి నెంబర్ 163జీ నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో మంథని రెవెన్యూ, డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ సమావేశాన్ని నిర్వహించారు. మైదంబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలో భూసేకరణ సంబంధించి వార్డు విచారణ నిర్వహించారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎన్ఏ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీఓ నివృతి చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుమన్, మాజీ సర్పంచ్ శారద సదానందం, ఎంపీటీసీ శ్యామల సదానందం, ఆర్ఐ భవానీ ప్రసాద్, శ్రీధర్, భూ నిర్వాసి తులు, ప్రజలు పాల్గొన్నారు.